RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 238 పేజీలు - 08 శుక్రవారం 24 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 23:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందిం చారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా మిగతా 2లో.

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 23:** నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మిగతా 2లో.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా

టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు

కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 23:** జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య మిగతా 2లో.

## గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- దబిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 23:** గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే మిగతా 2లో.



## పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 23:** పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత మిగతా 2లో.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



**తొలి అక్షరం/సిద్దిపేట,జూలై 23:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్‌జూలై 23:** యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా వచ్చే ఏడాది పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై మిగతా 2లో.




## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 23:** 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన మిగతా 2లో.




## పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

- మారుతున్న కాలానుగుణంగా విధానాలు మార్చుకోవాలి
- ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**తొలి అక్షరం/అమరావతి,జూలై 23:** ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ మరింత ఆధునికంగా మారాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ పోలీస్ రిట్రీట్-2026 ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సీఎం చంద్రబాబు, మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు కూడా తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల తీరు పూర్తిగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కొందరు సమాజంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వాటిపై పోలీసులు అప్రమత్తంగా ఉండి వేగంగా స్పందించాలని మిగతా 2లో.

## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 23 :** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా మిగతా 2లో.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు.

పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

(మొదటి పేజీ తరువాయి)

నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు. బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు.

# ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

# మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చ వలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగా లు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారం భించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు.

క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బిసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం.

ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల మీద బిఆర్ఎస్‌కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

### - బిజెపికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 23:** యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమన మంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. 2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు.

# గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు!

పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూదిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యతలో రాజీపడబోమని సీఎం తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని సీఎం హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్యకు సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు యూనిఫాంల అందజేతలో అడ్డగోలుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. తాము వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, నాణ్యమైన యూనిఫాంలు అందిస్తామని తెలిపారు. పేద పిల్లల కోసం పని చేస్తున్నామని అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే సంవత్సరం జూన్ 2వ తేదీ నాటికే విద్యార్థులకు యూనిఫాం అందేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు బాల మాయా దేవి, షఫీ ఉల్లా, విజయేంద్ర బోయి, దివ్య పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని చంద్రబాబు సూచించారు. 'ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్' విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసింగ్ ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా చేయగలిగితే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలకు కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ ఘటనలో జరిగిన దుష్ప్రచారాన్ని పోలీసులు సమర్థంగా తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో కొంత పురోగతి సాధించినప్పటికీ, ఇంకా పూర్తిస్థాయిలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. గంజాయి మత్తులో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని సమర్థంగా నియంత్రించామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

# చైర్మన్, వైస్ చైర్మన్‌ను కలిసిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 23:** చౌటుప్పల్ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు గురువారం పురపాలక కార్యాలయంలో పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బడుగు మోహన్ బాబు నేతృత్వంలోని నూతన పాలకవర్గాన్ని పురపాలక చైర్మన్, వైస్ చైర్మన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అధ్యక్షుడు బడుగు మోహన్ బాబు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పురపాలక సంస్థతో సమన్వయంగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గోశిక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య, కోశాధికారి బడుగు సావిత్రి, గౌరవ సభ్యులు గోశిక నరసింహ, గోశిక లక్ష్మీపతి, దోర్నాల లక్ష్మీనారాయణ, పాపని రామకృష్ణ, బత్తుల మానస పాల్గొన్నారు.

# ఆలయ మూసివేత.. టెండర్‌దారుల ఇబ్బందులు




**తొలి అక్షరం/కాళేశ్వరం జూలై 23:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం జూన్ 17 నుంచి మూసివేయబడిన నేపథ్యంలో టెండర్‌దారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక నష్టాలపై ఆలయ చైర్మన్ మోహన్ శర్మ టెండర్‌దారులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టెండర్‌దారులు మాట్లాడుతూ ఆలయం మూసివేతతో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికే తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బాలాలయం వద్ద తాత్కాలికంగా ఏర్పాట్లు చేసినప్పటికీ అక్కడ సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెండర్ మొత్తంలో రాయితీ కల్పించాలని చైర్మన్‌ను కోరారు. టెండర్‌దారులు వినిపించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని ఆలయ చైర్మన్ మోహన్ శర్మ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ మహేష్, ధర్మకర్తలు సుంకరి సీత్తయ్య, గంధసిరిసత్యనారాయణ, సర్పంచ్ మోహన్‌రెడ్డి, టెండర్‌దారులు తదితరులు పాల్గొన్నారు

# జూలై 24 విద్యాసంస్థల బంద్‌కు విద్యా సంస్థలు, విద్యార్థులు సహకరించాలి

**- వరంగల్ జిల్లా ఎన్, ఎస్,యు ఐ, అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి బందుకు పిలుపునిస్తూ నీట్ పరీక్షల అక్రమాలు, ఎన్‌టీఏ వైఫల్యాలు, విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 24న, రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎన్ ఎస్ వి ఐ (డబ్ల్యూ ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోడ శ్రీకాంత్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్ డీఏ ను రద్దు చేసి పారదర్శక పరీక్షా వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసు దాడులపై న్యాయ విచారణ జరిపించాలని, విద్యా కేంద్రీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని, వీబీఎస్ఏ ( వి బి ఎస్ ఏ) బిల్లును రద్దు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఈ బంద్‌కు విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజలు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఎన్ ఎస్ యు ఐ డబ్ల్యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోడ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

# మొక్కలను పెంచుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం !

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్.**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 23:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామంలో ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమం ను నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ, పండ్ల మొక్కలు ,పూల మొక్కలను నెక్కొండ గ్రామంలో ఇంటింటికి అందరికీ అందజేస్తున్నామనీ, ఈ మొక్కలను సురక్షితంగా కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణానికి మేలు చేసే మొక్కల ను అందరూ పెంచాలని, చెట్లతోనే వాతావరణం కలుషితం కాకుండా ఉంటుందని, అడవుల శాతం ఎక్కువగా ఉంటేనే విస్తారంగా వర్షాలు కురుస్తాయని, చెట్ల పెంపకం అనేది ప్రతి పౌరుని బాధ్యతగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి, కార్యదర్శి దయ్యాల సదానందశీ, వార్డు సభ్యులు భూక్య రవి, యాట శ్రావణి, మౌటశీ మౌనిక, ఎండి . అమీర్ , దేవన బోయిన విజేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, మౌటం కృష్ణంరాజు, ఎండి కాసిశీ, బి ఎల్ వో లు కొమ్ము విజయ, సంపతమ్మ, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజల అభ్యున్నతే మా ధ్యేయం

## ప్రతి గ్రామానికి ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ సేవలు విస్తరిస్తాం: ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



**తొలి అక్షరం/చౌటుప్పల్:జులై 23:** మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామానికి ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ సేవలను విస్తరించి, ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇఎల్‌వి భాస్కర్ తెలిపారు. విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు, దేవాలయాల అభివృద్ధి వంటి రంగాల్లో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమైన సేవలు అందించాలనే సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవాలనే తపన ఉన్న పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా సహాయం, పుస్తకాలు, స్కాలర్‌షిప్‌లపై అవగాహన, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువతకు పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే తమ లక్ష్యమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన శిబిరాలు, అవసరమైన వారికి వైద్య సహాయం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య పరంగా తోడ్పాటు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఫౌండేషన్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్న ఇఎల్‌వి భాస్కర్, గ్రామాల్లోని పురాతన దేవాలయాల అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పన, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం కూడా ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటని చెప్పారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సమాజ ఐక్యతకు కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, అవసరమైన చోట వెంటనే స్పందించేలా గ్రామ స్థాయి సేవా బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి రంగాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్‌ను ప్రతి గ్రామానికి చేరువ చేసి, సేవే పరమావధిగా సమాజానికి అంకితభావంతో పనిచేస్తామని ఇఎల్‌వి భాస్కర్ స్పష్టం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- **ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించిన ఎస్ఎఫ్ఐ**






**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 23:** రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించింది. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ గేటుకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు ₹10,500 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు స్కాలర్‌షిప్ బకాయిల పేరుతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడమే కాకుండా, కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, ప్రజాప్రతినిధులను గ్రామాల్లో తిరగనివ్వకుండా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యురాలు ఇందు రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్ల రాహుల్, సహాయ కార్యదర్శులు తిగుళ్ల శ్రీనివాస్, పుట్టల ఉదయ్, సృజన, జిల్లా కమిటీ సభ్యులు ప్రకాశ్, ప్రసన్న, అరవింద్, నాయకులు సాయి, మల్లేశ్, మధు, చరణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు బీసీ సేన మద్దతు.. ఆర్డీఓ సరిత చర్యలు ప్రశంసనీయం

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చౌరస్తా విస్తరణే మార్గం.. ప్రభుత్వాన్ని కోరిన బీసీ సేన

## చౌరస్తా విస్తరణ కోసం పోరాడిన ఆర్.ఎన్. రాముకు బీసీ సేన అభినందనలు.. ప్రజా మద్దతుతో ముందుకు రోడ్డు విస్తరణ





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** షాద్‌నగర్ చౌరస్తా రోడ్డు విస్తరణకు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సరిత చేపట్టిన చర్యలు అభినందనీయమని జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ అన్నారు. రోడ్డు విస్తరణ అంశంపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఏకాభిప్రాయం వ్యక్తం చేయడం ప్రజా ప్రయోజనాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, చౌరస్తా విస్తరణ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చి సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్.ఎన్. రాముకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన కూడలిని విస్తరించి ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. సమావేశాన్ని సమన్వయం చేసిన ఆర్డీఓ సరితకు కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జయశ్రీకాంత్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ పనులను ముందుకు తీసుకెళ్తున్న ఆర్డీఓ సరిత, మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి మైత్రి తల్లి హాజరుకావడం అందరినీ భావోద్వేగానికి గురిచేసిందని, ఆమె ఎదుర్కొన్న జీవిత పరిస్థితులు హృదయాన్ని కలిచివేశాయని అన్నారు. అలాగే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ కళాశాల పునరుద్ధరణ వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ చౌరస్తా వద్ద రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సరిత, మున్సిపల్ కమిషనర్ సునీత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీసీ సేన నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు పాల్గొని చౌరస్తా రోడ్డు విస్తరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చివరగా, చౌరస్తా విస్తరణ కోసం పట్టువిడువకుండా ఉద్యమించిన ఆర్.ఎన్. రామును షాద్‌నగర్ ప్రజల తరఫున ప్రత్యేకంగా అభినందించారు.

# ఓటరు (సర్) సర్వేలో దూసుకెళ్తున్న వెంకటాపురం 100% సవరణ పూర్తి.

**- వెంకటాపురం సర్పంచ్ జాటోత్ కవిత -అఖిల్ నాయక్**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో బి, ఎల్, ఓ పొలిటికల్ పార్టీల సమావేశ తీర్మానం విజయవంతంగా కొనసాగింది..వారంలో ఒకరోజు ఉదయం 10 గంటలకు ఎలక్షన్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ప్రత్యేక సమీక్ష సమావేశం.ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం సర్ ను నిర్వహించడం జరిగింది. బి ఎల్ ఓ, వి, శ్రీనివాస్ పోలింగ్ బూత్ నెంబర్ 271 , టి ఉమాదేవి, పి, ఎస్, నెంబర్ 272 వెంకటాపురం పరిధిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సమర్థవంతంగా నిర్వహించినందుకు, బిఎల్ఎ మరియు పొలిటికల్ పార్టీల నాయకులతో చర్చించి వివరాలను చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. -సమావేశానికి హాజరైన వారందరికీ బి ఎల్ఓ వి,శ్రీనివాస్,టి,ఉమాదేవి స్వాగతం పలికి సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది.-బిఎల్ఓ ద్వారా పంపిణీ చేయబడిన ఈ ఎఫ్ ఫారం గురించి చర్చించడం జరిగింది. - ఈ ఎఫ్ ఫారంలో కింది విధంగా అందిన వాటి వివరాలను చర్చించడం జరిగింది. మొత్తం ఓటర్ల సంఖ్య 694 ,- పంపిణీ చేసిన ఫార్ములా సంఖ్య 694 - తిరిగి అందించిన ఫారంల సంఖ్య 694,- అప్డేట్ చేసిన రాసిన ఫారంల సంఖ్య 694 - మరణించిన వారి సంఖ్య 28. - వలసవెళ్లిన వారి సంఖ్య 5- వివాహం జరిగి వెళ్లిన వారి సంఖ్య 7.- మొత్తం తొలగించబడన టువంటి సంఖ్య 694.- ఈ సర్వే కొనసాగించడంలో సహకరించిన నెక్కొండ మండల తాసిల్దార్ వేముల రాజకుమార్ మరియు సీనియర్ అసిస్టెంట్ రాజేష్,గ్రామ సర్పంచ్ జాటోత్ కవిత, ఉపసర్పంచ్ మల్లం కొండయ్య,బి ఎల్ వో వంగాల శ్రీనివాస్, తాళ్లూరి ఉమాదే ని బి,ఎల్,ఎ జాటోత్ అఖిల్,బుజ్జేటి సురేష్ లకు సర్ సర్వే నిర్వహించడానికి సహకరించినటువంటి గ్రామస్తులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ధర్మోజీగూడెంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం



**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 23:** చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడెం గ్రామంలో ఉన్న సైనర్జీ కంపెనీ ప్రాంగణంలో గురువారం (23.07.2026) మహిళల భద్రత, హక్కులు మరియు స్వీయ రక్షణపై వుమన్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. మన్మధ్ కుమార్ హాజరై మహిళలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మహిళలు అప్రమత్తంగా ఉండటం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయాన్ని ఎలా పొందాలి, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలు, అలాగే అత్యవసర హెల్ప్లైన్ నంబర్ల వినియోగంపై సమగ్రంగా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళల భద్రతకు అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు అవసరమైన సమయంలో వెంటనే పోలీసులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని ఇన్స్పెక్టర్ జి. మన్మధ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం మహిళల్లో భద్రతపై మరింత చైతన్యం కల్పించేలా సాగింది.

# అట్టహాసంగా క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో “ఏ కరువు పాట ఆవిష్కరించిన క్రాంతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాటరచన, శ్రీరాముల నాగేశ్వర్, గానం, శివుడు



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 23:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో సామాజిక,రాజకీయ, ఆర్థిక, కోణంలో కరువు పై పాటc ఏ కరువు పాటలి రచనశ్రీరాముల నాగేశ్వర్, గానం శివుడు, జేఎస్ ది ఛానల్ యూట్యూబ్ ఛానల్ ద్వారా పాట ఆవిష్కరణ లో క్రాంతి హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో క్రాంతి హై స్కూల్ ఆడిటోరియం లో ఆవిష్కరించడం జరిగింది.ప్రస్తుతం ఉన్న సమాజంలోని సామాజిక,రాజకీయ, ఆర్థిక కోణంలో కరువు పై పాటను రచించి సమాజానికి మేల్కొల్పే విధంగా ప్రస్తుతం రైతు అనుభవిస్తున్న కరువు పరిస్థితి కళ్ళకు కట్టె విధంగా నిర్మించి పాడించిన, రచయిత విప్లవ కవి శ్రీరాముల నాగేశ్వర్, గానం శివుడు, జేఎస్ ది ఛానల్ ద్వారా పాటను ఆవిష్కరించడం జరిగింది. ప్రస్తుత సమాజ ఆర్థిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా నష్టపోతున్నటువంటి రైతు యొక్క పరిస్థితిని కళ్ళ కట్టినట్టుగా ఆవిష్కరించిన “ఏ కరువు“ పాటను యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో క్రాంతి హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గీత కార్మికుల సంక్షేమానికి 18 కోట్ల నిధులు విడుదల

**హర్షం వ్యక్తం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నాయకులు**

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ‘పాపన్న గౌడ సంఘం**



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 23:** రాష్ట్రంలోని గీత కార్మికుల సంక్షేమం కోసం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం 18 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం పట్ల సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం/హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల(పరిటాల) రవి కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది గీత కార్మిక కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని,గౌడ అన్నలకు ప్రభుత్వం తోడుగా నిలవడం అభినందనీయమని రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఇదే సమయంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి రీత్యా చెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా గీత కార్మికులందరికీ నాణ్యమైన సేఫ్టీ మోకులను అందించాలని.వృత్తి రీత్యా శారీరక శ్రమతో కూడుకున్న పని కాబట్టి,50 సంవత్సరాలు నిండిన ప్రతీ గీత కార్మికునికి ఆసరా/సామాజిక పింఛను మంజూరు చేయాలని.కల్లు విక్రయాలు మరియు రవాణా సులభతరం చేసేందుకు అర్హులైన గీత కార్మికులకు రాయితీపై ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలని కోరారు.అంతేకాకుండా గీత వృత్తిలో వికలాంగులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో 20 శాతం రాయితీ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు.గీత కార్మికుల న్యాయమైన కోరికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి,త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫాకల్టీ ) నియామకాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. కమల తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్2, తెలుగు1, హిస్టరీ1, జంతుశాస్త్రం1, సెరికల్చర్1, గణితశాస్త్రం1, కంప్యూటర్ సైన్స్1 విభాగాల్లో మొత్తం 8 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని తెలిపారు. అలాగే యూజీసీ నిబంధనల ప్రకారం నెట్, సెట్, స్లెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి, బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.నియామక ప్రక్రియను యూజీసీ మార్గదర్శకాలు, ఉన్నత విద్యా కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను జులై 25వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలలోపు షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 23:**రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనంలో ఘనంగా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు జరుపుకోవడం జరిగింది తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు చెప్పినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్ డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి పూస బాలకిషన్ కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు బా చెప్పుల సర్పంచ్ మా దేవి భూపాల్ రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్ బత్తుల కృష్ణ గౌడ్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ అశోక్ మొహమ్మద్ నాసర్ గుత్త నర్సిరెడ్డి వెంకటేశం పైళ్ల వెంకటరెడ్డి పూస నరసింహ మాదుగుల జ్యోతి భైరబోయిన శోభ అయ్యాడపు కవిత కేశవ్ దాస్ వెంకటేశం మహమ్మద్ అక్రమ్ గొరిగే శేఖర్ ఎండి అంజాద్ కొమ్ము శేఖర్ స్వామి సైదాచారి బండ అంజిరెడ్డి కోట సుధాకర్ శంబాల వెంకన్న పిట్టవెంకటే రెడ్డి గంపల రామచంద్రారెడ్డి ఐలయ్య కొండ శేఖర్ గౌడ్ వెంకన్న బత్తుల నవీన్ గురజాల మహేష్ రెడ్డి ఎండి బషీర్ దౌల గొలుసుల ప్రసాద్ ఎండి మన్సూర్ అలీ మహమ్మద్ రిజ్వాన్ లవణం సాయి లెంకల ప్రవీణ్ మిర్జా ఈనయ తుల్లా బేగ్ మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎండి అంజద్



**తొలి అక్షరం/రామన్నపేట జులై 23:**రామన్నపేట మండల కేంద్రంలో నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆదేశం మేరకు రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహిద్ మహమ్మద్ (అంజద్) 8వ వార్డు సభ్యులు మేజర్ గ్రామ పంచాయితీ మాట్లాడుతూ నీట్ పేపర్ ను లీక్ కు కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని. 24 మంది విద్యార్థుల మరణానికి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చెయ్యాలని కోరారు. మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేసినందుకు తక్షణమే క్షమాపణ చెప్పి ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో విద్యార్థులు చేస్తున్న నీరసనను తక్షణమే గ్రహించి యొక్క సవాళ్ళను వెంటనే పరిష్కరించాలని తెలిపినారు

# చిన్నకోర్పోలు గ్రామంలో 100% (సర్ ) ఓటర్ నమోదు కార్యక్రమం పూర్తయింది

- చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ భానోతు అనిత - బద్రు నాయక్.
- కాంగ్రెస్ పార్టీ బి,ఎల్, ఎ చింతల వేణుగోపాల్ గౌడ్.
- గ్రామపంచాయతీ బి,ఎల్,వో పిట్టల రాజ్ కుమార్.



**తొలి అక్షరం/నెక్కొండ జులై 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (సర్) లో పాల్గొన్న చిన్న కొరుపోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ బి, ఎల్, ఏ చింతల వేణుగోపాల్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొయ్యడ రాజు,కొయ్యడ ఐలయ్య, బొడ్డుపల్లి యాకయ్య, అన్నె బోయిన రాజు, ఇతరులు కొయ్యడ లావణ్య-అశోక్ వార్డ్ నెంబర్ పాల్గొనడం జరిగింది. సర్ సర్వేలో నిర్వహించిన 280 బూత్ నెంబర్ లో మొత్తం ఓటర్లు 782 ఇందులో నుండి 46 మంది మాత్రమే తొలగింపు దశలో ఉండగా, మొత్తం నమోదైన ఓట్లు 667 రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. సర్ రిజిస్ట్రేషన్ గ్రామంలోని పూర్తిస్థాయిలో 100% చేయించుకోవడం జరిగింది,మొత్తంగా 100%శాతం పూర్తి చేయడం జరిగింది. ఈ సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ భానోత్ అనిత -బద్రు నాయక్, ఉపసర్పంచ్ తొగరు వెంకన్న, చిన్న కొర్పుల్ బి ఎల్ ఓ పిట్టల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు త్వరిత గతిన సర్ ప్రక్రియను పూర్తి చేసుకోవడంతో వంద శాతం పూర్తి కావడం జరిగింది.

# గోట్లకొండలో గ్రామపంచాయతీ మొక్కల పంపిణీ కార్యక్రమం

**- గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 23:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గోట్లకొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్ నాయక్ మాట్లాడుతూ:“పర్యావరణాన్ని కాపాడుదాం... ప్రకృతిని పరిరక్షిద్దాం. ప్రతి ఇంటికి ఒక మొక్క, ప్రతి మనిషికి పచ్చని భవిష్యత్తు“ అని పిలుపునిచ్చారు.చెట్లు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా, వాతావరణ సమతుల్యతను కాపాడుతూ భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిస్తాయి. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని పేర్కొనడం జరిగింది.




# రామన్నపేట నూతన సిఐగా ఎం రవి బాధ్యతలు స్వీకరణ

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 23:** రామన్నపేట మండల నూతన సిఐగా ఎం రవి బాధ్యతలు స్వీకరించినారు. అనంతరం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపినారు.

# ఢిల్లీలో యువతపై లాఠీచార్జ్, రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ధర్నా





**తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 23:** ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువతపై జరిగిన లాఠీచార్జ్‌ను, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. AICC, TPCC పిలుపు మేరకు చౌటుప్పల్ చారక్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని ఆరోపించారు. నిరసన వ్యక్తం చేసే హక్కును హరిస్తూ విద్యార్థులు, యువత, ప్రతిపక్ష నాయకుల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, విద్యార్థులు, యువత సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 23:** నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రామన్నపేట పట్టణంలోని జూనియర్ కాలేజ్ సెంటర్‌లో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పాల్గొన్నారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ, దేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, ఏఐసీసీ నాయకత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఆందోళనలు చేస్తుంటే వారిపై లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మద్దతుగా ధర్నా చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ



డిమాండ్ చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

అలాగే ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలు మానుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్ డిసిసి కార్యనిర్వాన కార్యదర్శి గుండాల నరసింహ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి సింగల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి పూస . బాలకిషన్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి (నీర్నంల) మండల ఉపాధ్యక్షులు కోళ్ల రామకృష్ణ (ఉత్త టూరు) కొమ్మాయగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఎన్నారం సర్పంచ్ ఎలుగాపురి జనని నర్సింగ్ రావు బాచుప్పల సర్పంచ్ మాదవి భూపాల్ రామన్నపేట ఉప సర్పంచ్ మోటే రమేష్ బత్తుల కృష్ణ గౌడ్ వనం చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ మొహమ్మద్ నాసర్ మాజీ సర్పంచ్. గుత్త నర్సిరెడ్డి వెంకటేశం పైళ్ల వెంకటరెడ్డి మాజీ సర్పంచ్. పూస నరసింహ మాజీ ఎంపిటిసి మాదుగుల జ్యోతి కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గాదె. శోభభైరబోయిన శోభ అయ్యాడపు కవిత కేశవ్ దాస్ వెంకటేశం మహమ్మద్ అక్రమ్ వార్డ్ మెంబర్లు గొరిగె శేఖర్ ఎండి అంజాద్ కొమ్ము శేఖర్ స్వామి సైదాచారి బండ అంజిరెడ్డి కోట సుధాకర్ శంబాల వెంకన్న పిట్టవెంకట్ రెడ్డి గంపల రామచంద్రారెడ్డి ఐలయ్య కొండ శేఖర్ గౌడ్ వెంకన్న బత్తుల నవీన్ ఆవుల సత్యనారాయణ పెరుమండ్ల నవీన్ చల్ల సత్య ప్రకాష్ నోముల ప్రవీణ్ నోముల విష్ణు చిప్పలపల్లి రామచంద్రం జిల్లా వెంకటేశం కోట సుధాకర్ గురజాల మహేష్ రెడ్డి ఎండి బషీర్ దౌల గొలుసుల ప్రసాద్ ఎండి మన్సూర్ అలీ మహమ్మద్ రిజ్వాన్ లవణం సాయి లెంకల ప్రవీణ్ మిర్జా ఈనయ తుల్లా బేగ్ మొహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీ-చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం: కట్టెల లింగస్వామి

**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 23:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామికవాది, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామికవాదుల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టెల లింగస్వామి మాట్లాడుతూ, దేశంలో నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అనేది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన కాదని, గత కొన్ని సంవత్సరాలుగా వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. నీట్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన సుమారు 150 పేపర్ లీకేజీ ఘటనలు చోటుచేసుకున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని విమర్శించారు. ఈ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువత, తల్లిదండ్రులపై ఢిల్లీలో లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యంపై దాడేనని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడుతున్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై



ఉందన్నారు. "సేవ్ ఇండియా సేవ్ డెమోక్రసీ" అనే నినాదాన్ని దేశవ్యాప్తంగా బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించి, పేపర్ లీకేజీ ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన పోరాటానికి ప్రజాస్వామికవాదులుగా తమ పూర్తి సంఘీభావం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామికవాదులు బోయ సుధాకర్, బోయ కుమార్, పండి రాకేష్, ఏర్పుల సాయి, చేకూరి బాబు, కట్టెల ప్రదీప్, మాదాను ఆకాష్, ఎర్ర బాబు, ఓర్సు గణేష్, దోర్నాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో జనని డైలాగ్స్ కార్యక్రమం...

**భారతదేశపు సంతాన సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి అకాడమీ ఏర్పాటు**

**శాస్త్రీయ సహకారాన్ని పెంపొందించడం**

**జాతీయ అంతర్జాతీయ విద్యావేదికలలో అధిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం**

**జనని డైలాగ్స్ అకాడమీ ఒక వేదికగా పనిచేస్తుంది అని వెల్లడి**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** సంతానోత్పత్తి ఆరోగ్యం, ముందస్తు అవగాహన, సమాచారంతో కూడిన కుటుంబ నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఒయాసిస్ ఫెర్టిలిటీ 'జననీ డెలాగ్స్' తొలి ఎడిషన్ ను హన్మకొండలో నిర్వహించినారు. "ది పేరెంట్ హుడ్ పారడాక్స్", 'బిల్డింగ్ ఎ ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఇండియా' అనే అంశంతో హన్మకొండలో నిర్వహించిన ఈ వేదికలో ప్రజారోగ్యం, ప్రభుత్వ వ్యవస్థ, సైకాలజీ, శిశు సంక్షేమం, కార్పొరేట్ మానవ వనరుల నిర్వహణ, సంతానోత్పత్తి వైద్యం వంటి రంగాలకు చెందిన నిపుణులు పాల్గొన్నారు. కుటుంబాలకు అనుకూలమైన భారతదేశాన్ని నిర్మించాలంటే ఏమి చేయాలి? అనే దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్న ప్రశ్నపై వారు విస్తృతంగా చర్చించారు. ఈ చర్చ వేదిక ఒక జాతీయస్థాయి సంభాషణలో భాగంగా నిర్వహించారు హైదరాబాద్ కేంద్రంగా జరిగిన ఈ ప్రధాన చర్చను అదే రోజున హనుమకొండ తో పాటు మరికొన్ని నగరాలలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఒకే గదికి పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఒకే జాతీయ చర్చా వేదిక అందుబాటులోకి వచ్చినట్లు అయింది. భారతదేశ కుటుంబాలను నిర్మించుకునే విధానంలో నిశ్శబ్దంగా కానీ గణనీయంగా వస్తున్న మార్పులపై చర్చలు కేంద్రీకరించబడ్డాయి దేశం యొక్క సంతానోత్పత్తి రేటు ఇప్పటికే జనాభా భారీ స్థాయి కంటే తక్కువగా ఉండటం ఆందోళనకర విషయం అని నిపుణులు చర్చించారు. ఆలస్యంగా జరుగుతున్న వివాహాల కంటే విద్య వృత్తి ఆర్థిక భద్రత వ్యక్తిగత ఆకాంక్షలకు ప్రాధాన్యతనిస్తూ దంపతులు ఉద్దేశపూర్వకంగా సంతానోత్పత్తిని వాయిదా వేయడమే ప్రధాన కారణమని వక్తలు అభిప్రాయపడ్డారు. జీవనశైలి మారుతున్న కొద్దీ, సంతానోత్పత్తి సామర్థ్యం మాత్రం తన సహజ క్రమంలోనే సాగుతుంది ఈ కారణంగా సంతానోత్పత్తిపై అవగాహన నివారణ ఆరోగ్య సంరక్షణ మరింత మెరుగైనవిగా మారుతున్నాయి. సంతాలేమి సమస్యలకు అనేక కారకాలను నివారించవచ్చున్నది గమనార్హం. మారుతున్న జీవిత ఆంక్షలకు, మారకుండా ఉన్న జీవసంబంధ వాస్తవాలకు మధ్య పెరుగుతున్న అంతరం – పేరెంట్ హుడ్ పారడాక్స్( తల్లిదండ్రులు కావాలనే ఆకాంక్షి – వాస్తవాల మధ్య వైరుధ్యం ) తల్లిదండ్రులు కావడానికి అయ్యే ఆర్థిక వ్యయం గురించి ఈ చర్చా వేదికలో విస్తృతంగా చర్చించారు. సంతానాన్ని పెంచేందుకు అయ్యే ఖర్చు, ఆర్థిక ప్రణాళిక ప్రభుత్వ సహాయక విధానాలను వ్యక్తిగత భారంగా కాకుండా కుటుంబ నిర్మాణానికి అవసరమైన కీలక తోడ్పాటుగా పరిగణించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. పిల్లల పెంపకంలో తండ్రుల పాత్రను మరింత అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని పిలుపునిచ్చింది. సభను ఉద్దేశించి ఒయాసిస్ పెర్టిలిటీ సహా వ్యవస్థాపకాలు. మెడికల్ డైరెక్టర్ దుర్గా జి. రావు మాట్లాడుతూ...భారతదేశంలో కుటుంబ నిర్మాణ కోసం ప్రణాళిక చేసుకోవడం క్రమంగా కష్టతరం అవుతుంది. దీనికి ప్రజల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఆసక్తి తగ్గిపోవటం కారణం కాదు. సంతానోత్పత్తికి సంబంధించిన జీవ సంబంధిత కాల పరిమితి. పిల్లల పెంపకానికి అయ్యే ఆర్థిక వ్యయం. ఆధునిక ఉద్యోగ జీవితంలోని ఒత్తిళ్లు పరస్పరం భిన్న దశల్లో ప్రభావం చూపుతుండటమే ప్రధాన కారణం కుటుంబ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలలో కుటుంబాలు ఒంటరిగా ముందుకు సాగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ఆరోగ్య రంగ నిపుణులు ఉద్యోగ దాతలు మనస్తత్వవేత్తలు సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వేదిక పైకి జనని డైలాగ్స్ తీసుకువచ్చిందని అన్నారు. భారతదేశంలో పునరుత్పత్తి వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి అంకితమైన తమ విద్య శిక్షణ కార్యక్రమమైన ఓయాసిస్ అకాడమీని కూడా ప్రారంభిస్తున్నట్లు ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రకటించింది. అకాడమీ ప్రధానంగా మూడు రంగాలలో పనిచేస్తుందని అవి పరిశోధన, ఆవిష్కరణ, మౌలిక పరిశోధన క్లినికల్ అధ్యయనాలు శాస్త్రీయ ప్రచురణల ద్వారా సంతాన సంరక్షణ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడం నాలెడ్జ్ ట్రాన్స్ఫర్ ఒయాసిస్







లో అభివృద్ధి చేసిన క్లినికల్ పరిజ్ఞానం అనుభవాన్ని తోటి గైనకాలజిస్టులు క్లీనీషియన్లతో పంచుకోవడం తద్వారా అది సంస్థకే పరిమితం కాకుండా విస్తృత వైద్య సమాజానికి సేవ చేస్తుందన్నారు. శాస్త్రీయ సహకారాన్ని పెంపొందించడానికి జాతీయ అంతర్జాతీయ విద్యా వేదికలలో అధిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కూడా ఈ అకాడమీ ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ఇప్పటివరకు ఒయాసిస్ అకాడమీ 250 మందికి పైగా క్లినిషయన్లకు, 200 మందికి పైగాఎంబ్రియాలజిస్టులకు శిక్షణ ఇవ్వడంలో సహాయ పడిందన్నారు. అలాగే ముఖ్యంగా టైర్ 2 & టైర్ 3 ప్రాంతాలలో తమ ప్రత్యేక శిక్షణను గణనీయంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ...ప్రారంభ దశలోనే సంతాన సాఫల్యంపై అవగాహన పెంచుకోవడం అలాగే సరైన పద్ధతిలో ప్రత్యుత్పత్తికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవటం ఎంత ముఖ్యమో "ది పేరెంట్ హుడ్ పారా డ్రాక్స్" స్పష్టం చేస్తుంది. అదే సమయంలో మరిన్ని జంటలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడడం అంటే ప్రత్యేక శిక్షణ వైద్య సేవలలో అత్యుత్తమ ప్రమాణాలను సాధించడంపై నిరంతరం పెట్టుబడి పెట్టడమే ఒయాసిస్ అకాడమీ వంటి కార్యక్రమాల ద్వారా ఈ ప్రాంతంలోని కుటుంబాలకు మెరుగైన పునరుత్పత్తి ఆరోగ్య పలితాలను అందించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాన్ని కూడా బలోపేతం చేయగలరని ఆశిస్తున్నామని అన్నారు. జనని డైలాగ్స్ ఒక ప్రజా ప్రయోజన వేదిక అని ఐ వి ఎఫ్ లేదా సంతాన సాఫల్య చికిత్స ప్రచారం కాదని ఓయాసిస్ ఫెర్చులిటీ స్పష్టం చేసింది ఈ వేదిక ఎలాంటి ఫెర్టిలిటీ లేదా వైద్య విధానాన్ని ప్రోత్సహించదని అలాగే ఏ వ్యక్తి అయినా తప్పనిసరిగా పిల్లలను కణాలని కూడా సూచించదని బదులుగా ఇది దంపతులకు వారు నిర్మించుకోవాలనుకుంటున్న కుటుంబాలకు మధ్య అడ్డుగా నిలుస్తున్న ఆర్థిక వైద్య కార్యాలయ సామాజిక వంటి నిర్మాణాత్మక అంశాలపై అలాగే వాటి గురించి ప్రభుత్వం యజమానులు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు సమాజాలు ఒక్కొక్కటిగా ఏమి చేయగలవు అనే దానిపై దృష్టి పెడుతుందన్నారు. జీవితకాల పునరుత్పత్తి ఆరోగ్యం సమాచారంతో కూడిన ఎంపికలు ఉమ్మడి బాధ్యత తల్లిదండ్రులుగా మారే ప్రతి మార్గానికి గౌరవం వృత్తి కుటుంబ ఆకాంక్షలను సమతుల్యం చేసుకోవడం కుటుంబ స్నేహపూర్వక భారతాన్ని నిర్మించడానికి సామూహిక నిబద్ధత అనే ఆరు మార్గదర్శక సూత్రాలు ఇందులో ఉన్నాయన్నారు. భారతదేశ వ్యాప్తంగా పునరుత్పత్తి ఆరోగ్యం కుటుంబ నిర్మాణంలో అవగాహన సేవలు లభ్యత స్తోమతను మెరుగుపరచడం లక్ష్యంగా విధానపరమైన భాగస్వామ్యం పరిశోధన బహుళ రంగాల సహకారం ద్వారా జనని డైలాగ్స్ ను వార్షిక ప్రజా ప్రయోజన కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఓయాసిస్ ఫెసిలిటీ తమ నిబద్ధతను పునరుద్ద దాటించింది.

# నీట్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన ఎమ్మెల్యే శంకర్.. విద్యార్థుల పోరాటానికి కాంగ్రెస్ అండ

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై షాద్‌నగర్ పట్టణ కూడలిలో విద్యార్థులు చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, అయినా కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు .విద్యార్థుల హక్కుల కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే, వారిపై లాఠీచార్జ్ చేయడం, రాహుల్ గాంధీకి గాయాలు కావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. విద్యార్థులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపక్షం సిద్ధంగా ఉన్నా, ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. ఇప్పటి వరకు గాంధేయ మార్గంలోనే నిరసనలు చేపట్టామని, అవసరమైతే పార్లమెంట్ ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చిన్న ఘటనలకే మంత్రులు రాజీనామాలు చేసిన ఉదాహరణలు ఉన్నాయని, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఇంత పెద్ద వ్యవహారంలో మంత్రి పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు.ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ గాంధీ విద్యార్థులపై కపట ప్రీతి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 23:** కాంగ్రెస్ పార్టీకి గాని రాహుల్ గాంధీకి గాని విద్యార్థులపై ప్రేమ లేదని రాజకీయాల లబ్ధి కోసమే ఈరోజు ఉద్యమాల పేరుతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శవయాత్రలు నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ఏదైతే ఉన్నదో అది పూర్తిగా దురదృష్టకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి , జంగిలి సత్యనారాయణ యాదవ్ తెలిపినారు

# కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టు ఆ ప్రజాస్వామికం

- నీట్,జెఈఈ పరీక్షల లీకేజ్ పై కేంద్రం బాధ్యత వహించాలి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జులై 23:** నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజ్ కి నిరసనగా ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్ర నేతలు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, ఎంపీ ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం అప్రజాస్వామి కమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చార్యులు విమర్శించారు. కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్టులకు నిరసనగా గురువారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ జేఈఈ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజ్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పరీక్షల నిర్వహణపై విద్యార్థులు,యువతలో విశ్వాసం దెబ్బ తిన్నదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బి. వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, మేకల కుమార్,జక్కుల రామ్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, జలకం శ్రీనివాస్, చెవిటి సుధాకర్, కందాడి అచ్చిరెడ్డి, మహబూబ్ రెడ్డి, రవి నాయక్, గుండాల నర్సయ్య, విక్రమ్ రెడ్డి, సర్పంచ్లు బంగారు రమేష్, ఎర్ర వెంకటరెడ్డి, జాటోత్ రాం లాల్, అభిరాం నాయక్, నరేందర్, విజయ రవి, గంగా నరేష్,నాయకులు వెన్నం సోమిరెడ్డి, మిత్తింటి హరీష్,దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, బుచ్చి రాజులు, రమేష్ రావు,వి. రాజు, రాంబాబు, అన్వేష్, పరశురాములు, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహన కాంతులపై మల్కాజ్‌గిరి పోలీసుల నిఘా

- అనధికార లైట్లు, హైబీమ్ వాడకంపై ప్రత్యేక తనిఖీలు
- ఒక్కరోజే 1,952 కేసులు..రూ.2.82 లక్షల జరిమానా విధింపు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై23:** రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా వాహనాలపై అనధికారికంగా ఏర్పాటు చేసుకునే రంగురంగుల, పరిమితికి మించిన కాంతివంతమైన లైట్లపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. హైబీమ్ వినియోగం, మిరుమిట్లు గొలిపే విపరీతమైన కాంతి,అసలు హెడ్‌లైట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై గురువారం మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధి అంతటా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.సుమతి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీలు కె.రాహుల్ రెడ్డి, వి.శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది

Malkajgiri Police Commissionerate
Special Drive Cases on Without Headlight, Dazzling & High Beam light
Dt: 23.07.2026

| S.No | Police station | High Beem/Dazzling/ W/o Head light | |
|---|---|---|---|
| | | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 153 | 17000 |
| 2 | Gopalpuram Tr PS | 170 | 25100 |
| 3 | Jawaharnagar Tr PS | 80 | 8700 |
| 4 | Trimulgherry Tr PS | 474 | 62300 |
| 5 | Alwal Tr PS | 199 | 35400 |
| 6 | Begumpet Tr PS | 250 | 46500 |
| Zone- I | | 1326 | 195000 |
| 1 | LB Nagar Tr PS | 156 | 18700 |
| 2 | Vanasthalipuram Tr PS | 143 | 23200 |
| 3 | Uppal Tr PS | 153 | 20500 |
| 4 | Kushaiguda Tr PS | 84 | 10700 |
| 5 | Ghatkesar Tr PS | 90 | 14100 |
| Zone- II | | 626 | 87200 |
| Total | | 1952 | 282200 |

Section:
Dazzling Light (R 432/177)
High Beam Light (106 CMVR/177)
Without head lights in night time (CR 105/177)

క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు. **ఒక్క రోజే భారీగా కేసులు:** ఈ ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన 1,952 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారందరికీ కలిపి మొత్తం రూ. 2,82,200 జరిమానా విధించారు. ప్రధాన కూడళ్లు, జాతీయ రహదారులు, వాణిజ్య ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు మరియు విద్యాసంస్థల సమీపంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. రాత్రి వేళల్లో దృశ్యమానత తగ్గించి ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న వాహనాలను గుర్తించి చలాన్లు విధించారు. **హైబీమ్‌తో ప్రమాదాల ముప్పు:** రాత్రి వేళల్లో అనవసరంగా హైబీమ్, మిరుమిట్లు గొలిపే డ్యాజ్లింగ్ లైట్లను నిరంతరం వాడటం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్లు బైర్లు కమ్మి ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా అసలు లైట్లు లేకుండా వాహనాలు నడపడం కూడా అత్యంత ప్రమాదకరం. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. **-ట్రాఫిక్ డీసీపీలు మల్కాజ్‌గిరి కమిషనరేట్** రోడ్డు భద్రతను పెంపొందించడానికి, క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి రాబోయే రోజుల్లోనూ ఈ తరహా తనిఖీలు కొనసాగుతాయని ట్రాఫిక్ డీసీపీలు స్పష్టం చేశారు.

# అస్సల్ బదల్ గయా.. నఖల్ చల్ గయా..!

### ఉద్యమకారులకు అవమానం - సమైక్యవాదులకు సన్మానం..
### ఎమ్మెల్యే శంకర్ చెప్పినా వివక్ష చూపిన సమైక్యవర్గం..
### ఉద్యమంలో పనిచేసింది ఒకరు - ఉద్యమకారులుగా వెలుగుతున్నదొకరు..
### షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఎ. శ్రీధర్ రెడ్డి..
### ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో వివక్షపై ఉపాధ్యాయుల ఆగ్రహం



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** ఉద్యమంలో పగలు, రాత్రి పని చేసింది ఒకరు.. చివరికి ఉద్యమకారులుగా వెలుగు వెలుగుతున్నది మరోకరు.. ఆనాడు ఉద్యమాన్ని వ్యతిరేకించిన వాళ్లే ఈరోజు నాయకులుగా మారి ఉద్యమకారులుగా పేరు తెచ్చుకున్నారు.. అసలైన ఉద్యమకారులకు అవమానం.. సమైక్యవాదులకు సన్మానం.. ఇది ఎక్కడి న్యాయం..? అంటూ షాద్ నగర్ తెలంగాణ టీచర్స్ జేఏసీ చైర్మన్ ఏ. శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలో సమావేశమైన ఉపాధ్యాయులు ఇటీవల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సన్మాన కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన సొంత ఖర్చుతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఈ సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా ఉద్యమ వందనాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. అయితే 2009 నుంచి 2014 వరకు తెలంగాణ పోరాటంలో భాగస్వాములైన తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీని విస్మరించి తెలంగాణ వ్యతిరేకులను ఎమ్మెల్యే ప్రోత్సహించడం తమకు బాధ కలిగించిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమకారులందరినీ గుర్తించి వారిని కలుపుకోవాలని చెప్పినప్పటికీ ప్రస్తుత జేఏసీ చైర్మన్ తదితరులు ఆనాటి సమైక్యవాది ఐదారు ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ వారందరినీ విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరోపించారు. ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారందరినీ సంఘ సభ్యులుగా గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడం ఆక్షేపణీయమని అన్నారు. పి ఆర్ టి యు, టి పి ఎస్ యు, ఏపీటీఎస్, గిరిజన ఉపాధ్యాయ సంఘం వంటివి ఉన్నప్పటికీ వాటన్నిటినీ విస్మరించి కొందరిని మాత్రమే ఉద్యమకారులుగా ప్రకటించుకోవడం అన్యాయం అన్నారు.షాద్ నగర్ ప్రాంతంలో పండగ రోజుల్లో కూడా ఉద్యమాన్ని కొనసాగించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడినందుకు తెలంగాణ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేసిన కృషి మరువలేనిది అన్నారు. ధూమ్ ధాం, వంటావార్పు, మానవహారం లాంటి ఎన్నో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్లు వెల్లడించారు. ఇలా ఏకపక్షంగా కార్యక్రమాన్ని నిర్వహించడం బాధాకరమని తెలిపారు. ఆనాటి పోరాట సంఘాలు, నాయకులు, కుల సంఘాలు, ఇతర సంఘాల ద్వారా వివరాలు సేకరించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా అందరినీ సమైక్యంగా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే శంకర్ వాస్తవాలను గ్రహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. టిటిజెఏసీ నేతలు సురేష్ కుమార్, అబ్దుల్ మన్నన్, మొహమ్మద్ అలీ, పాండురంగయ్య, వెంకటరెడ్డి, చెన్నారి రమేష్, నాజర్ అలీ, సత్యనారాయణ, నర్సింలు, మనోహర్, గణేష్ కుమార్, సురేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రకాష్, బద్య, బిఎంబి రాజు, ప్రవీణ్ కుమార్, బుచ్చయ్య, బాలరాజు, వెంకటరమణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు




**తొలి అక్షరం/ఫరూక్‌నగర్, జూలై 23:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా తప్పనిసరిగా పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు సూచించారు.ఫరూక్‌నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన వర్షాకాల అత్యవసర ప్రణాళిక సమీక్ష సమావేశంలో మండలంలోని సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, విలేజ్ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు)కు ఆయన అవగాహన కల్పించారు.వర్షాకాలంలో ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీటి నిల్వల వల్ల దోమలు, ఈగలు పెరిగి మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెంగీ, మలేరియా తీవ్రరూపం దాల్చితే ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.అలాగే తాగునీటిని మరిగించి లేదా గోరువెచ్చగా తాగడం, తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు, గుడ్లు వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని సూచించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ నిశాంత్ కుమార్, హెచ్‌ఓ, ఏపీఓ, డీఈ, ఏఈ, ఏపీఎం జంగయ్యతో పాటు మండలంలోని సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, ఏఈవోలు, విలేజ్ సెక్రటరీలు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్, చామల కిరణ్ కుమార్ రెడ్డిల ఘనంగా జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/రామన్నపేట జూలై 23:** కొమ్మాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మోటే. మారయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కొమ్మాయిగూడ గ్రామం నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జరుపుకోవడం జరిగినది . అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడు పార్టీకి నిస్వార్థంగా రక్షణ కవచం ల ఉంటారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బాలగోని కృష్ణ వార్డు సభ్యులు తీర్వాల బిక్షపతి బోయపల్లి ఎల్లేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపగోని మల్లయ్య బండ నర్సిరెడ్డి గోపగోని శ్రీనివాస్ ఎర్ర నరసింహ గోపగోని సహదేవ గురజాల వెంకట రెడ్డి గురజాల జంగారెడ్డి మోటే శీను బోయపల్లి మల్లయ్య ఓర్సు కిష్టయ్య మోటి రాజు కోణాల మధుగారు ఆకిటి వెంకటేష్ రేపాక గణేష్ బాలగోని శివ గిరికల లింగస్వామి కొండగడప భాష తదితరులు పాల్గొని జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ అంటూ ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు

# గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు సర్వీస్

### - షాద్‌నగర్ డిపో నుంచి జూలై 29న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీస్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) షాద్‌నగర్ డిపో నుంచి గానుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ ప్రత్యేక యాత్ర జూలై 29, 2026న మధ్యాహ్నం 2 గంటలకు షాద్‌నగర్ డిపో నుంచి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు గానుగాపూర్ నుంచి తిరుగు ప్రయాణం ప్రారంభించి షాద్‌నగర్ చేరుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూ.700 టికెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. అయితే యాత్రలో పాల్గొనే భక్తులు వసతి, పలహారం, భోజన ఖర్చులను ఎవరి వారు స్వయంగా భరించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.టికెట్ బుకింగ్ మరియు ఇతర వివరాల కోసం 9959226287, 9182645281, 9440838985, 9491166785 నంబర్లను సంప్రదించాలని షాద్‌నగర్ డిపో మేనేజర్ సూచించారు.


# దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను ప్రజలు తిప్పికొడతారు: బీజేపీ నేత చెట్ల వెంకటేష్

### - నీట్ ఉద్యమాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారు..



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 23:** దేశంలో యువతను తప్పుదారి పట్టిస్తూ రాజకీయ అస్థిరత సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు చెట్ల వెంకటేష్ ఆరోపించారు. నీట్ పరీక్ష అంశంపై ప్రారంభమైన నిరసనలను కొందరు రాజకీయ పార్టీలు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు.పార్లమెంట్ ముట్టడి సందర్భంగా జరిగిన ఘటనలపై స్పందించిన ఆయన, ఆందోళనల్లో దేశ వ్యతిరేక నినాదాలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలతో పాటు కొందరు విద్యార్థి సంఘాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి ఎన్డీఏకు ప్రజలు అధికారం అప్పగించారని అన్నారు. దేశ సమైక్యత, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని చెట్ల వెంకటేష్ హెచ్చరించారు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో "అలమ్నై మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** 25 జూలై 2026(శనివారం)కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో "అలమ్నై మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్ రీయూనియన్ క్లాస్ ఆఫ్ 2001 ప్రపంచవ్యాప్తంగా గొప్ప పారిశ్రామిక వేత్తలు గా,నిష్ణాతులు అయిన ఇంజనీర్ లు గా ఉన్న కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థులందరూ,కిట్స్‌వా–నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి వెల్లడించారు.కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్,వరంగల్ అలమ్నై అసోసియేషన్ ( కిట్స్‌వా– కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం) వారు "అలమ్నై మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్ రీయూనియన్– క్లాస్ ఆఫ్ 2001 సంబురాలు"ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని ఆడిటోరియంలో నిర్వహిస్తోంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,కిట్స్‌వా–నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు సి.శ్రీధర్ రెడ్డి హాజరవుతారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ యం పి.,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు ప్రారంభోత్సవ కార్యక్రమనికి అధ్యక్షత వహించగా,కోశాధికారి పి.నారాయణరెడ్డి & హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ,వి.సతీష్ కుమార్,ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి కిట్స్‌డబ్ల్యు అలమ్నై అఫైర్స్ & ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్& హెడ్,సివిల్ ఇంజినీరింగ్ విభాగం,డా.యం.శ్రీకాంత్,కిట్స్‌డబ్ల్యు అలమ్నై అఫైర్స్ & ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్,అసోసియేట్ ప్రొఫెసర్,డా.ఓ.ఆంజనేయులు,ప్రపంచవ్యాప్తంగా గొప్ప పారిశ్రామిక వేత్తలు గా నిష్ణాతులు అయిన ఇంజనీర్ లు గా ఉన్న కిట్స్‌డబ్ల్యు పూర్వ విద్యార్థులందరూ,కిట్స్‌వా–నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్,వివిధ విభాగాల డీన్లు,వివిధ విభాగాల హెడ్స్,కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పిఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరా చారి,అధ్యాపకులు,సిబ్బంది హాజరవుతారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ 'చలో కలెక్టరేట్'

### - ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్







**తొలి అక్షరం/రంగారెడ్డి, జూలై 23:** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ నాయకత్వంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు.హలో విద్యార్థి.. చలో కలెక్టరేట్ నినాదంతో కలెక్టరేట్‌కు చేరుకున్న విద్యార్థులు విద్యార్థి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో అనేక సమస్యలు పేరుకుపోయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ముఖ్యంగా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పత్లావత్ ఆకాష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భుక్యా వినోద్ నాయక్, జిల్లా నాయకురాలు పార్వతి, మండల నాయకులు జూనొతల భాను ప్రకాష్, ఆందోజు నిఖిల్, వెంకట్ దుర్గా ప్రసాద్, చందు, క్రిష్, అరవింద్, మధు, హర్షిత్, గణేష్ తదితర నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ ధర్నా





**తొలి అక్షరం/షాద్ నగర్,జూలై 23:** కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని ఆరోపిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను నిరసిస్తూ కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగళ్ల రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ధర్నాలో నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, నీట్ పేపర్ లీక్‌పై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వారాహి మాత భైరవ స్వాముల కళ్యాణ మహోత్సవం





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** శ్రీ వారాహి సహిత ఉన్మత భైరవదేవాలయంలో న్యూ శాంపేట్ టు పద్మాక్షి రోడ్ మారుతి ఇట్స్ కాలనీ లో శ్రీ వారాహి మాత భైరవ స్వాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పండితులు బెజ్జంకి మహేష్ దేవాలయ అర్చకులు వీరభద్రనాథ్ మాట్లాడుతూ...వారాహి మాత ఆషాడ మాస గుప్త నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు కళ్యాణం జరుపుటకు ఆచారంగా భావిస్తూ ఈ మహోత్సవం నిర్వహించడం జరిగినదని,ప్రజలు భక్తులు పాల్గొనడం సంతోషంగా ఉందని,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.సాంప్రదాయ పరంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.పెద్ద ఎత్తున ప్రజలు భక్తులందరూ పాల్గొని అమ్మవార్ల,స్వామివార్ల ఆశీర్వాద అన్న ప్రసాదం స్వీకరించారు.

# ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామకంలో అక్రమాలు

### - అర్హత లేని వారికి ఉద్యోగలిచ్చారు.... విచారణ జరిపి న్యాయం చేయాలి: దగ్గుబాటి సామ్రాజ్యం





**తొలి అక్షరం/ఖమ్మం, జూలై 23:** చింతకాని మండలం వందనం గ్రామంలో జరిగిన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆ గ్రామానికి చెందినాఫ్ దగ్గుబాటి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు ఉన్నప్పటికీ తనను పక్కనపెట్టి, అర్హత లేని, తక్కువ అర్హతలు కలిగిన ఇతర వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆమె ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సామ్రాజ్యం మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపిక విషయంలో గ్రామ అధికార పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వ్యవహరించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ పేరుతో అభ్యర్థులను రోజుల తరబడి కాలయాపన చేయించి, చివరకు నిబంధనలకు అనుగుణంగా ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం ఒక నిమిషం పాటు ఇంటర్వ్యూ నిర్వహించి, అభ్యర్థుల అర్హతలు, విద్యార్హతలు, అనుభవాన్ని సరిగా పరిశీలించకుండా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేశారని ఆమె ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ కనీస అర్హతగా ఉన్నప్పటికీ, దానికంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి, స్థానిక నాయకులకు నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ నియామకాల విషయంలో డబ్బులు చేతులు మారినట్లు తమకు అనుమానంగా ఉందన్నారు. ఉద్యోగాల నియామకానికి సంబంధించిన దరఖాస్తులు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ప్రక్రియ, ఎంపిక జాబితా, అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన విచారణ జరపాలి. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలి. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను పారదర్శ కంగా మళ్లీ పరిశీలించాలి" అంటూ డిమాండ్ చేశారు.

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం



కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా జననాయగన్




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

## రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.





## 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి.ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది.గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం. 'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.